


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
గురువారం | 3 జులై 2025
పేజీలు 8



# నిద్రమత్తులో నిఘా

## -ఉగ్రవాదుల అరెస్టుతో ఉలిక్కిపడ్డ రాయచోటి

- బాంబు, ఖురాన్, బ్యాంకు పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- 30 ఏళ్ళుగా రాయచోటిలో ఉగ్రవాదులు మకాం వేసినా కనిపెట్టలేని నిఘా విభాగం
- ఇద్దరు ఉగ్రవాదులు రాయచోటిలో యువతకు శిక్షణ ఇచ్చినట్లు అనుమానాలు
- పలు బాంబు పేలుడు కేసుల్లో అబుబకర్ సిద్దిక్, మహమ్మద్ అలీలు నిందితులు
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన వారి కోసం పోలీసుల ఆరా...

2 లో





**పోలీసుల అదుపులో ఉగ్రవాదుల కుటుంబ సభ్యులు**

## సిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌కు నివేదికలు సిద్ధం చేయండి

### -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నిర్దేశించిన లక్ష్యాల ప్రగతి సాధనపై నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 3న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ కు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నిర్దేశించిన లక్ష్యాల ప్రగతి నివేదికలతో గురువారం సాయంత్రం జరిగే వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ, స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాదుల వార్షిక క్రెడిట్ కార్యాచరణ ప్రణాళికతో పాటు సూక్ష్మ వార్షిక ప్రణాళిక, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, పీఎం సూర్యఘర్, వర్షాకాల ముందస్తు చర్యలు తదితర అంశాలతో నివేదికల సిద్ధం చేసుకుని హాజరు కావాలన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో అన్నమయ్య జిల్లాను మెరుగైన స్థానంలో నిలిచేటట్టు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని

మిగతా 2లో



## సుపరిపాలనలో తొలి అడుగుకు బ్రహ్మరథం

### -ఒంటిమిట్ట మండలంలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన చమర్తి
### -ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు వివరించిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు
### -చమర్తికి బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు
### -మాధవరం గ్రామపంచాయతీలో అడుగడుగున ఆత్మీయ ఆహ్వానాలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం సచివాలయం పరిధి నుండి మన మంచి ప్రభుత్వం యొక్క సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు తో కలిసి పాల్గొన్న రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుగారు. సచివాలయం పరిధి నుండి సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన ఎలా ఉంటుందో వివరించారు.

మిగతా 2లో




సూర్య
గురువారం
3 జులై 2025




# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అంగన్వాడి యూనియన్ సమ్మె నోటీసు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని ఐసిడిఎస్ అసిస్టెంట్ సిడిపిఓ సరళ దేవికి అంగన్వాడి యూనియన్ఆధ్వర్యంలో సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ హాజరై మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కనీస వేతనం 35,000 రూపాయలు ఇవ్వాలి ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ ఆపాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దు చేయాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం రైల్వే కోడూరు కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జూలై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం కోసం రైల్వేకోడూరులో అన్ని మండల కేంద్రాల్లో కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ఉద్యోగులు విధులు బహిష్కరించి భారీగా ప్రదర్శనలు సమ్మెను ఉధృతంగా తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంల ఏఐటియుసి అంగన్వాడీ యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సరోజనమ్మ, రైల్వే కోడూరు నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు నిర్మల, విజయలక్ష్మి శారద కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

# రాయచోటిలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలి

**-దూరంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలంటే ఆటో చార్జీలు ప్రజలకు ఆర్థిక భారంగా ఉంది**

**-ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలి**

**-రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో, కడప రోడ్డులో జిల్లా కలెక్టర్, యస్ పి కార్యాలయాలు ఒకచోట, గాలివీడు రోడ్డులో కోర్టు సముదాయం మరోకచోట, రాజంపేట రోడ్డులో కొన్ని కార్యాలయాలు, పీలేరు రోడ్డులో ఆర్టీఒ కార్యాలయం, మరియు ఇతర జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు దూరంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలంటే ఆటో చార్జీలు ప్రజలకు ఆర్థిక భారంగా ఉందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని ఆర్టీసీ బస్టాండ్ నుండి రాయచోటి రింగ్ రోడ్డుపైన క్లాక్ వైస్, యాంటీ క్లాక్ వైస్, అలాగే పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంబడి ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌కు నివేదికలు సిద్ధం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లలో మంచి రుచికరమైన భోజన సదుపాయాలను పరిశుభ్రంగా, పారిశుద్ధ్య పనులు, సమయపాలన పాటించే విధంగా మరింత మెరుగుపరిచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని, అలాగే చెత్త సేకరించి తరలించేందుకు కావలసిన ట్రై సైకిల్, ఆటో ల వివరాలను నివేదికలను తయారు చేయడంతో పాటు, గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎఫ్ పోషణ్ నమోదు కార్యక్రమం మరింత మెరుగు పడేందుకు కృషి చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, డిపిఓ, సిపిఓ, ఐసిడిఎస్ పిడి, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ, డిఎంహెచ్ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ల్యాండ్ అక్విటేషన్ సూపరింటెండెంట్, జిల్లా వ్యవసాయ అధికారి, ఏపీఎస్ఆర్టీసీ డిఎం, రాయచోటి మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో నిఘా,,,

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో సోమవారం అర్ధరాత్రి తమిళనాడుకు చెందిన ఆంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటిఎస్) అధికారులు రాయచోటి పట్టణం కొత్తపల్లెలో నివాసం ఉంటున్న అబుబకర్ సిద్ధిక్ అలియాస్ నాగూరు, మహబూబ్ బాష వీధిలో నివాసం ఉంటున్న మహమ్మద్ అలీ అలియాస్ యూనూస్ (మేళపలయం)లను అరెస్టు చేసి తమిళనాడుకు తీసుకెళ్లడంతో రాయచోటి పట్టణం ఒక్కసారిగి ఉలిక్కిపడింది. రాయచోటి పట్టణంలో ఏమి జరుగుతున్న దోనని ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. ఈ ఉగ్రవాదులు పలు బాంబు పేలుడు కేసులో నిందితులుగా ఉన్నారు. స్థానిక పోలీసులు సహకారంతో తమిళనాడు పోలీసులు ఈ ఉగ్రవాదులను అదుపులోకి తీసుకొని తమిళనాడుకు తరలించారు. అయితే ఈఉగ్రవాదులు గత 30 సంవత్సరాల నుంచి రహస్యంగా రాయచోటిలో తలదాచుకున్నట్టు సమాచారం. అబుబకర్ సిద్ధిక్ అలియాస్ నాగూరు, మహమ్మద్ అలీ అలియాస్ యూనూస్‌లు రాయచోటి పట్టణం కొత్తపల్లె, మహబూబ్ బాష వీధిలలో చీరల వ్యాపారం ప్రారంభించి స్థానికులతో మమేకమైపోయారు. ఎవ్వరికి ఎటువంటి అనుమానం రాకుండి అబూబకర్ సిద్దిక్ కొత్తపల్లెలోని వివాహం చేసుకున్నారు. ఇతనికి ముగ్గురు మగపిల్లలు, ఒక కుమార్తె కలరు. అదేవిధంగా మహమ్మద్ అలి గాలివీడు మండలం అరవీడులో గత 5 సంవత్సరాల కిందట వివాహం చేసుకున్నాడు. ఇతనికి ఇంత వరకు పిల్లలు కలగలేదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన వారు వారికి వెన్నంటి ఉన్న వారు మన మధ్యలో ఉండటంతో పట్టణ ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు అంటున్నారు.

**పలు బాంబు పేలుడు కేసుల్లో నిందితులు:**

అబుబకర్ సిద్ధిక్ అలియాస్ నాగూరు అనే ఉగ్రవాది 1995లో చెన్నై చింతాద్రిపేటలో హిందూ మున్నాని కార్యాలయంలో బాంబు పేలుడు కేసులో, 1995లో నాగూరులో పార్శిల్ బాంబు పేలుడు (తంగం మరణం) కేసులో, 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూరు, కేరళలో 7 చోట్ల బాంబులు పెట్టడం కేసులో, చెన్నై పోలీస్ కమిషనర్ కార్యాలయం లక్ష్యంగా చేసుకోవడం కేసులో, 2011లో మధురైలో ఎల్.కె. అద్వానీ రథ యాత్ర సమయంలో పైప్ బాంబు కేసులో, 2012లో వెల్లూరులో డాక్టర్ అరవింద్ రెడ్డి హత్య కేసులో, 2013లో బెంగళూరు మల్లేశ్వరంలో బీజేపీ కార్యాలయం సమీపంలో బాంబు పేలుడు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తెలిసింది. అదే విధంగా మహమ్మద్ అలీ అలియాస్ యూనూస్ (మేళపలయం) గత 26 ఏళు గా పోలీసు అధికారులకు, ఇంటలిజెన్స్ అధికారులకు కనపడకుండా రాయచోటిలో మకాం వేశారని చెప్పవచ్చును. మొహమ్మద్ అలీ 1999లో తమిళనాడు, కేరళలో బాంబు ఉంచే ఘటనల్లో భాగస్వామిగా ఉన్నాడని తెలుస్తోంది. ఇలాంటి కరుడుగట్టిన ఉగ్రవాదులకు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ వాసులు ఆశ్రయ కల్పించడంతో పట్టణ వాసులే కాకుండా యావత్తు జిల్లా పోలీసులు అధికారులు ఆందోళన చెందుతున్నారని చెప్పవచ్చును. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ రాయచోటి పట్టణంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టకపోతే అంతర్జాతీయ ఉగ్రవాదులు కూడా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో బయటపడిన అశ్చర్యపోనవసరం లేదు.

**నిర్లక్ష్యం చేస్తే... ప్రమాదం తప్పదు...**

ఉగ్రవాదుల విషయంలో జిల్లా పోలీసు యంత్రాంగం కానీ, ప్రజలు కానీ అప్రమత్తంగా లేక నిర్లక్ష్యం వహిస్తె ముప్పు తప్పదని మేధావులు అంటున్నారు. ఏప్రిల్ 22వ తేదిన జమ్మూ కాశ్మీర్లోని పెహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల సమయంలోనే రాయచోటి పట్టణంలో అణువణువునా గాలింపు చర్యలు చేపట్టి ఉంటే ఉగ్రవాదులు బయటపడేవారని మరికొంత మంది చర్చించు కుంటున్నారు.

**పోలీసుల అదుపులో ఉగ్రవాదుల కుటుంబ సభ్యులు:**

సోమవారం అర్ధరాత్రి రాయచోటి పట్టణంలో నివాసం ఉంటున్న ఉగ్రవాదులను తమిళనాడు పోలీసులు తీసుకెళ్లిన అనంతరం అన్నమయ్య జిల్లా పోలీసులు వారి కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఉగ్రవాదులు అబుబకర్ సిద్దిక్ అలియాస్ నాగూరు, మహమ్మద్ అలీ అలియాస్ యూనూస్ లు ఎవ్వరిఎవ్వరితో సంబంధాలు జరిపారని, ఆశ్రయం కల్పించిన వారిని పోలీసులు ఆరా తీస్తున్నారని తెలిసింది. అంతే కాకుండా ఉగ్రవాదుల ఇళ్లలో ఉగ్రవాద సాహిత్యం పుస్తకాలు, బాంబు లభించినట్లు సమాచారం. ఉగ్రవాదుల కుటుంబ సభ్యుల విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయోమో వేచి చూద్దాం.





# సుపరిపాలనలో తొలి అడుగుకు బ్రహ్మరథం

**(మొదటి పేజీ తరువాయి)**ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి మాట్లాడుతూ ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తున్నామని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని, ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను నిరుపేదలకు పింఛన్లు, ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఇంకా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 18 సంవత్సరాల పైబడిన మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున, నిరుద్యోగ భృతి, కుట్టు మిషన్లు, ఇలా ఎన్నో పథకాలను ప్రజల కోసం తీసుకు వచ్చామని, అలాగే గ్రామాల్లో పలు మౌలిక సదుపాయాలు రహదారులు త్రాగునీరు భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు ప్రజలకు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, డిఆర్ఎల్ మనీ, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, బొబ్బిలి రాయుడు, శివారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నాగ ముని రెడ్డి, నామాల వెంకటయ్య, భోగ శంకరయ్య, బొడిచర్ల శ్రీనివాసులు,మౌలాలి, సతీష్ రాజు, బాలకృష్ణ, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, ఆలూరు వెంకటసుబ్బయ్య, శేషయ్య, చిన్న రాజా, మధు, కట్టా యానాదయ్య, చామ సుబ్బారెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసరాజు, ఎల్లయ్య, సుబ్రహ్మణ్యం, అత్తిరాల సుబ్రహ్మణ్యం నాయుడు, తేజాల ఆనంద్, పాండురాజు, పరుశురాం నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.





## రాడంబరంగా కందికట్ల జయచంద్ర పుట్టినరోజు వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** టిడిపి చేనేత విభాగం నాయకులు కందికట్ల జయచంద్ర పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు కోన భాస్కర్,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,ప్రభాకర్,డ్యాన్స్ రెడ్డెప్ప,కంచర్ల మల్లికార్జున నాయుడు,ప్రశాంత్,తమ్మిశెట్టి రామకృష్ణ,అంజి,వెంకటేశ్వర రెడ్డి,ఎంఎంసి సూరి,గుత్తా సుధాకర్ నాయుడు,రేపన నాగేంద్ర సమక్షంలో అట్టహాసంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,గజమాల,శాలువాతో ఘనంగా సత్కరించి గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు,ఆయన మిత్ర బృందం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అటు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ,చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి జయచంద్ర తనవంతు కృషి చేస్తున్నారన్నారు.అంతేకాకుండా సామాజిక సేవా కార్యక్రమాలకు సహాయ,సహకారాలు అందిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారని కొనియాడారు.ఆపదలో ఆదుకునే మనస్తత్వం,చిరునవ్వుతో పలకరించే గుణం కలిగిన కందికట్ల జయచంద్ర ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం కందికట్ల జయచంద్ర మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన తోటి గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు,మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ముమ్ముందు అందరి ఆదరాభిభిమానాలు తనపై ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## పీర్ల పండుగ ఉత్సవానికి మంత్రి మండిపల్లికి ఆహ్వానం

**చిన్నమండెం మేజర్ న్యూస్:** పవిత్ర ఉర్స్ మహోత్సవం సందర్భంగా జరుగనున్న శ్రీ శ్రీ శ్రీ హాజరత్ గంధపు పీరు వారి పీర్ల పండుగ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని నిర్వాహకులు ఆహ్వానించారు. జూలై 5న రాత్రి 10 గంటలకు గంధపు బాందీ ఊరేగింపు చిన్నమండెంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను సమీక్షించిన నిర్వాహకులు, మంత్రి గారికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ పండగ మహోత్సవ సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని శాండెల్ సాహెబ్ మాఖన్ కమిటీ వారికి మంత్రి సూచన చేశారు.

## ఎస్.కే.ఇర్ఫాన్ ని ఆప్యాయంగా పలకరించిన మాజీ సీఎం

### - వైకాపా యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని సూచనలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ,కొత్తిండ్లు సర్పంచ్ అసియా బేగం కుమారుడు ఎస్.కే.ఇర్ఫాన్ ని మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా పలకరించారు.మంగళవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ యువజన విభాగం రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి షేక్ ఇర్ఫాన్ హాజరై మాజీ ముఖ్యమంత్రిని కలిశారు.ఈ సందర్భంగా బుధవారం ఇర్ఫాన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగనన్న 2.0 యువత,కార్యకర్తలకు పెద్దపీట వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.ఆయన ప్రసంగం యువజన విభాగానికి సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.ఆయన సలహాలు,సూచనలు తనకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. హుందాగా వ్యవహరించే అతి తక్కువ మంది రాజకీయ నాయకుల్లో జగన్మోహన్ రెడ్డి ఒకరని కొనియాడారు.తన తండ్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునినిపుచ్చుకొని ముఖ్యమంత్రిగా ఏపీ ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు.ఇప్పటినుండే రాష్ట్రవ్యాప్తంగా యువజన విభాగాన్ని బలోపేతం చేసి త్వరలో జరగబోవు స్థానిక సంస్థలు ఎన్నికలలో,2029లో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో వైసీపీని గెలిపించేందుకు,జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ప్రతి ఒక్కరి సంక్షేమమే తొలి అడుగు లక్ష్యం

## -ఒంటిమిట్ట మండలంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:**ప్రభుత్వ విజయాలను ఇంటింటికి ప్రచారం, ప్రజల అభిప్రాయాలు సేకరణ కొత్త మాధవరం, కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరంలో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మండల ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య స్వగృహంలో, టిడిపి సీనియర్ నాయకుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో జరిగింది.ప్రభుత్వ విజయాలను ఇంటింటికి ప్రచారం ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ "ప్రజలు చంద్రబాబు నాయుడుపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా రాష్ట్రం పునః అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తోంది. ప్రభుత్వం చేపట్టిన విజయవంతమైన కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించటం ద్వారా వారిలో విశ్వాసం మరింత బలపడుతోందిఅని అన్నారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి కార్యకర్తలు 'తల్లికి వందనం'ఉచిత విద్యుత్ 'పింఛన్ పథకంయువతకు ఉపాధి అవకాశాలువంటి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అభిప్రాయాలను కూడా సేకరించామన్నారు. స్థానిక రైతులు, మహిళలు, యువత రాష్ట్రంలో ఉన్న సమస్యలు, అవసరాలను ప్రస్తావించగా, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. విద్య, ఉపాధి, సాగునీరు, వైద్య సౌకర్యాలు వంటి అంశాలపై ప్రజల ఆలోచనలు తెలుసుకొని వాటిని అమలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. వికాస పథంలో రాష్ట్రం గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడితప్పింది. ఇప్పుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే ప్రక్రియ ప్రారంభమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసినప్పుడు పెట్టుబడులు వస్తాయి, పరిశ్రమలు వస్తాయి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, అని తెలిపారు. ప్రభుత్వ విజయాలు గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సాయం, పోషకాహారం, వైద్య సౌకర్యాలు అందించడం ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించడం. ఉచిత విద్యుత్, సాగునీరు: రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం చేయడం. ఇంటికో పారిశ్రామికవేత్తయువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ఇంటికో పారిశ్రామికవేత్తను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకోవడం. నిరుపేద విద్యార్థులకు సాయం చేసి, వారి భవిష్యత్తును నిర్మించడం. పంటల వద్ద రైతులకు గ్యారంటీ ధర అందించడం, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడం. ఇలాంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యలో పెట్టే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి విద్యలో పెట్టే ఖర్చు ఖర్చు కాదు, భవిష్యత్తుకు పెట్టుబడి. ఈ భావనతోనే నిరుపేద విద్యార్థుల కోసం పథకాలను కొనసాగిస్తున్నాం, అని జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. అందుకే తల్లికి వందనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలతో నేరుగా మమేకం కార్యక్రమంలో నామాల వెంకటయ్య మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడం, వారికి ప్రభుత్వ పథకాలను చేరవేయడం, గ్రామాభివృద్ధిని సాధించడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ సూచనను టిడిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అమలు చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ఉపాధి, విద్య, వైద్య సౌకర్యాలు, రైతులకు సాగునీరు తదితర అంశాలపై చర్చలు జరిగాయి. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

# బేధాభిప్రాయాలు పక్కన పెట్టి కలసికట్టుగా పనిచేద్దాం

### - సంస్థాగత ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం

### - తంబళ్లపల్లి మండల టిడిపి అబ్జర్వర్ ఆర్.జె.వెంకటేష్



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** భిన్నాభిప్రాయాలు పక్కనపెట్టి సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని తంబళ్లపల్లి మండల సంస్థాగత ఎన్నికల పరిశీలకులు,టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం తంబళ్లపల్లిలోని మండల పార్టీ కార్యాలయం లో స్థానిక నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ తాను మదనపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిని అయినప్పటికీ తంబళ్లపల్లి నియోజకవర్గంపై మంచి అవగాహన ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఆవుల మోహన్ రెడ్డి మాకు రాజకీయ గురువు అని ఆయన తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా అద్భుతంగా పనిచేశారన్నారు.అంతేకాకుండా బీటీ కళాశాలలో తాను విద్యార్థి సంఘం నాయకుడిగా,సింగిల్ విండో ప్రెసిడెంట్,ఇతర పదవుల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. సమావేశం ఏర్పాటు చేసే తేదీని ముందుగానే తంబళ్లపల్లి ఇన్చార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి,స్థానిక నాయకులకు సమాచారం అందించామన్నారు.నియోజకవర్గంలో వర్గ విభేదాలు ఎక్కువగా ఉన్నాయని,ఇవి అధిష్టానం దృష్టికి వెళ్లడం జరిగిందన్నారు.అయితే గ్రామ,మండల కమిటీలలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే అవకాశం కల్పిస్తామని,ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇటీవల పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల,గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. దీంతో తనను తంబళ్లపల్లి మండల పరిశీలకులుగా అధిష్టానం నియమించిందన్నారు.2024 ఎన్నికల్లో దేశచరిత్ర ఎన్నడూ లేనివిధంగా ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలలో 164 మంది కూటమి అభ్యర్థులు విజయం సాధించారన్నారు.ఇటువంటి సునామీలో తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఓడిపోవడం దురదృష్టకరమన్నారు.రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో మన పార్టీకి చెందిన ఎమ్మెల్యే లేకపోవడంతో పనులు సజావుగా సాగవన్నారు.చెట్టు బాగుంటే అది పదిమందికి మంచి నీడనిస్తుందని,ఏవైనా విభేదాలు ఉంటే టీ కప్పులో తుఫానులాగా ఉండాలే తప్ప వాటిని బహిర్గతం చేసుకోరాదన్నారు. నాయకులకు,కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.అందరి అభిప్రాయం మేరకే కమిటీల నియామకం ఉంటుందని స్పష్టం చేశారు.కావున మండలంలోని టిడిపి నాయకులంతా సమిష్టిగా పనిచేసి సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సుపరిపాలన,తొలిఅడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలోస్థానిక టిడిపి నాయకులు రెడ్డెప్ప రెడ్డి,మహబూబ్ బాషా,రేపన బాబు,భాస్కర్ నాయుడు, జి.శ్రీనివాసులు,శ్రీనివాసులు రెడ్డి,ఎల్లప్ప,జయచంద్ర నాయుడు, వినోద్ కుమార్ రెడ్డి,తేజమూర్తి నాయుడు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం
3 జూలై 2025

# ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా రేషన్ దుకాణాలు

కొత్త మాధవరంలో చౌక దుకాణాన్ని ప్రారంభించిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు





**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ప్రజా ప్రయోజనాల లక్ష్యంగా రేషన్ దుకాణాలు పని చేస్తాయని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు రాజు తెలియజేశారు. బుధవారం కొత్త మాధవరంలో షాపు నెంబర్ 3 రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దోపిడి చేసేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థను అడ్డగోలుగా మార్చి ప్రజలకు ఇబ్బందులు కలిగేలా చేసిందని,ప్రజల సౌకర్యార్థం వారికి అనుకూలంగా ఉండేందుకే మళ్ళీ పాత పద్ధతిలో రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసి ప్రజల్సకి మెరుగైన సేవలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, బొబ్బిలి రాయుడు, నామాల వెంకటయ్య సుబ్బరాయుడు, నాగమణి రెడ్డి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో సుపరిపాలన అభివృద్ధిలో గ్రామాలలో తెలుగుదేశంకార్యకర్తలను నాయకులు కలుపుకొని గడపగడపకు తొలి అడుగులు వేస్తున్నట్లు రైల్వే కోడూరు తెలుగుదేశంఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఆయన చిన్న ఓరంపాడు సి ఓ కమ్మపల్లి, దిగువపల్లి పలు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయన వెంట తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పాలన వచ్చి ఏడాది అవుతుందని అనుకున్నట్లు ఆయన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి 15000 తల్లుల అకౌంట్ లో వేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని ఆయన తెలిపారు ఎన్టీఆర్ భరోసా పథకంకింద అవ్వ తాతలకు,వితంతులకు ఒకే రోజుపింఛన్లు సౌకర్యం కల్పించిన మహానుభావుడు ఆయనేనని ప్రతి నియోజక వర్గంలో అన్న క్యాంటీన్ నెలకొల్పి ఆకలిగా ఉన్నవారికి అన్నం పెట్టిన ఘనత ఆయనకే దక్కిందని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం యువ నాయకులు ముక్కాసాయి వికాస్ రెడ్డి, ముక్కా వరలక్ష్మి,సీనియర్‌నాయకులుపున్నాటివాసుదేవ రెడ్డి, తల్లెంరమణారెడ్డి, బత్తినవేణుగోపాల్ రెడ్డి, మాజీ వై స్ ఎంపిపి గూనిపాటి చెన్న రాయుడు, పోలినశివయ్య నాయుడు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, తెలుగుదేశం సీనియర్ నాయకులు వేమన సుబ్రహ్మణ్యం నాయుడు, యువ నాయకులు పి, ఈశ్వర్ నాయుడు, నాగినేని రమేష్ నాయుడు, నాగేంద్ర నాయుడు,స్థానిక ఎస్ఐ మహేష్, నాయుడు, తుమ్మల రాజు సుబ్బరాజు, రాజుగుంట నరసింహులు, అన్నెపు మహేష్ తెలుగుదేశం కార్యకర్తలు గ్రామస్తులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశ్వంలో ముగిసిన అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమం




**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు రెండు రోజులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం జరిగింది. చివరి రోజైనా బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంపోడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ అజయ్ భగవత్ హాజరై విశ్వం ఇంజనీరింగ్ అధ్యాపకులకు రెండురోజుల అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థి అభ్యసనా పద్ధతులు కాగ్నిటివ్,సైకో మెంటర్,యాటిట్యూడ్ డెవలప్మెంట్, క్యాటగిరిస్ అఫ్ స్కిల్స్,ఎక్స్టర్నల్ మోటివేషన్,సాంకేతిక నైపుణ్య ధోరణులు వాటి ప్రాముఖ్యత,టీచర్‌ఉపాధ్యాయుల మధ్య విస్తృత మోటివేషన్స్ ద్వారా అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు పాఠ్యాంశాలు నేర్చుకొనుటలోఎంతగానోఉపయోగపడుతుందనితెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యా లక్ష్యాల ప్రణాళిక,కోర్స్ అవుట్కముల రూపకల్పన విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని మాన్యంగా అంచనా వేసే విధానాలపై లోతుగా అవగాహన కలిగించారు. అదేవిధంగా ప్రస్తుత విద్యావిధానంలో విద్యాబోధన పద్ధతులుఆర్టిఫిషియల్ ఇం టెలిజెన్సుకి ధీటుగా ఉపాధ్యాయులు,విద్యార్థులకు వివిధ స్థాయిలలో ఉన్న మెళుకువలు వాటి వివరణలు అధ్యాపకులకు విశ్వం ఇంజ నీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలియజేశారు. విశ్వం ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి ఈ విధానం ద్వారా విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధిస్తారని,కావున అధ్యా పకులందరూ ఈ ఔట్ కం బేస్డ్ ఎడ్యుకేషనుపై పట్టు సాధించాలని అధ్యాపకులందరికీ తెలియజేశారు.



# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం,దళవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల లో నేడు..సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకటవతరగతివిద్యార్థులకువారి తల్లితండ్రులు పలక మీద అక్షరాలు రుద్దించి అక్షరా అభ్యాసాన్ని ప్రారంభించారు. మండల విద్యాధికారులుమాట్లాడుతూఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో ఒక నూతన ఉత్సాహాన్ని నింపుతాయని, అమ్మ మొదటి దైవము కావున..తల్లితో అక్షరాలు దిద్దించడం శుభ సూచకమని అన్నారు. ప్రాథమిక పాఠశాల నుండి ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా మార్పు చెందడములో ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల కృషి అభినంద నీయమని అన్నారు. అధికారులు విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను అందచేశారు. ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూనేటి అక్షరాభ్యాస కార్యక్రమానికి దాత బోధనపు సిద్దు పిల్లలకు పలకలు, ఇతర విద్యా సామగ్రి అందించారని.. పాఠశాలకువారి సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమములో విద్యా ర్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# రుద్ర ట్రేడర్స్‌ని ప్రారంభించిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం నందు ఒంటిమిట్ట చెరువు వైస్ ప్రెసిడెంట్ కట్ట యానాదయ్య ఆహ్వానం మేరకు హాజరై రుద్ర ట్రేడర్స్ షాపును నూతనంగా రిబ్బన్ కట్ చేసి రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు . అనంతరం రుద్రా ట్రేడర్స్ యజమాన్యం చమర్తిని ఒంటిమిట్ట తెలుగుతమ్ముళ్లనుదుశ్యాలువా కప్పి గజమాలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ. టిడిపినాయకులు బొబ్బిలి రాయుడు, నాగ ముని రెడ్డి, శివారెడ్డి హరినాథ రెడ్డి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# విశ్రాంత డీఎస్పీని కలిసిన ది మదనపల్లె ప్రెస్ క్లబ్ సభ్యులు

– విధినిర్వహణలో ఆయన సేవలు ఆదర్శనీయమని కితాబు

– శాలువ,పూల మొక్కతో ఘనసన్మానం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విశ్రాంత డిఎస్పి నారాయణ స్వామి రెడ్డి బుధవారం మీడియా కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేశారు. విధి నిర్వహణలో తమకు సహకరించిన మీడియా మిత్రుల అభిమానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇందులో భాగంగా ది మదనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నక్కింటి రవీంద్ర ఆధ్వర్యంలో విశ్రాంత డియస్పి నారాయణ స్వామి రెడ్డి అందించిన సేవలను స్మరించుకుంటూ శాలువ,పూలమొక్కను అందించి సన్మానించడం జరిగింది. అదేవిధంగా విశ్రాంత డియస్పి నారాయణ స్వామి రెడ్డి ఆహ్వానం మేరకు మదనపల్లి పట్టణంలోని పాత్రికేయ కుటుంబ సభ్యులు అందరు హాజరయ్యారు. తమ ఆహ్వానం మేరకు పిలవగానే హాజరైన పాత్రికేయులందరికి కృతజ్ఞతలు తెలిపారు.



# కూటమి పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ,అభివృద్ధి ఫలాలు

- 2వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభం - ఏడాది కాలంలో రోడ్ల నిర్మాణానికి 75 కోట్లు అందించాం - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం రెండవ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా మరియు మదనపల్లి నియోజకవర్గ పరిశీలకుల గాజుల శివరామ్ ప్రతాప్ తదితరులతో కలసి బుధవారం సంయుక్తంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం వార్డులో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అందించిన సంక్షేమ పథకాల గురించి,కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించడం జరిగింది.అలాగే ఇంకా స్థానిక ప్రజలు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్న వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే తక్షణమే ఆయా సమస్యలపై స్పందించి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ముఖ్యంగా వార్డులో రోడ్లు,తాగునీరు,వీధి దీపాలు,మురికి నీటి కాలువలు మంజూరు చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు.అలాగే ఒక ఇంట్లో తల్లికి వందనం ఇద్దరి పిల్లలకు అందడం,అదే ఇంట్లో 60 సంవత్సరాల వృద్ధురాలికి 4వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ రావడం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం అ కుటుంబానికి ప్రయోజనం చేకూరిన విషయాన్ని వెల్లడించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకొని లబ్ధిపొందిన ఆనందంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు ప్రజల ముంగిటికే పాలకులు,నాయకులు,అధికారులు వెళ్లడం జరుగుతోందని చెప్పారు.బికె పల్లి నుండి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మెదలుపెట్టామన్నారు. పూర్తి స్థాయిలో కూటమి ప్రభుత్వం ప్రజలతో మమేకమై ముందుకు సాగుతొందన్నారు.ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం దత్తత తీసుకొని వారికి అన్నివిధాలుగా ఆదుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.పిల్లల నుండి వృద్ధుల వరకు అందరికి లబ్ది కల్గించడంతోపాటు అన్నా క్యాంటిన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వానిదేనన్నారు.వాట్సాప్ ద్వారానే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని,మరో వైపు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పనులు పూర్తి అవుతున్నాయని,రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం మొదలైందని సిఎం ఆర్ఎఫ్ చెక్కులు ప్రతివారం లబ్ధిదారులు ఇంటికి వెళ్ళి పంపిణి చేస్తున్నాని వివరించారు.ఆగష్టు నుండి పూర్తి స్థాయిలో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం అమల్లోకి వస్తుందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ ప్రతినెల ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లిస్తూ,ఒకటవ తారీఖునే పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కితాబునిచ్చారు.మొదటి ఏడాదిలోనే మదనపల్లికి 75 కోట్లు రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో నాయ కులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బొమ్మిశెట్టిపురుషోత్తం,డాన్స్ రెడ్డెప్ప, రాగినేని రఘుపతి నాయుడు, మల్లికార్జున నాయుడు, రాటకొండ శ్రీనివాసులు నాయు డు,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బెస్త రమణ,మోడెం సిద్దప్ప,రామిశెట్టి నీలకంత, జివి నాయుడు,జయరాం యాదవ్,ధాత్రి పౌండేషన్ డాక్టర్ స్వాతి,నవీన్ చౌదరితో పాటు పెద్దఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి తొలి అడుగు



రాజుగుంటలో మొదలైన సుపరిపాలన కార్యక్రమం



**చిట్వేల్ ,మేజర్‌న్యూస్ :** చిట్వేల్ మండలం రాజుగుంట పంచాయతీ నందు విజయవంతంగా సుపరిపాలన తొలి అడుగు నిర్వహించారు.రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు వారి సతీమణి ముక్కా వరలక్ష్మి తనయుడు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు.ప్రతి కుటుంబాల తలుపు తట్టుతూ నేరుగా ప్రజలతో కలిసిన వారు, స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ముచ్చటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర చర్చలు జరిపారు. ఇది కేవలం పర్యటన మాత్రమే కాదు, ప్రజలతో సన్నిహితంగా మమేకం అయ్యే ప్రయత్నంగా ముక్కా కుటుంబం ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దింది. స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలను నేరుగా వ్యక్తీకరించారు.ప్రజల అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం ప్రతి వర్గానికి న్యాయం చేయడంలో ముందుండింది.సుపరిపాలనకు మార్గదర్శకంగా నిలిచిన టీడీపీ, సంక్షేమ పథకాలతో ప్రజల నమ్మకాన్ని పొంది అన్న విషయం ఈరోజు కార్యక్రమంతోస్పష్టమైంది.ఈసందర్భంగా ప్రజలు ముక్కా రూపానంద రెడ్డి కి, ముక్కా వరలక్ష్మికి, ముక్కా సాయి వికాస్ రెడ్డి కి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుగుంట సర్పంచ్ టిడిపి యువ నాయకులు గుత్తి నర్సింలు, ఆ గ్రామ ఎంపీటీసీ నాగార్జున, ప్రకాష్ నాయుడు,అనిత దీప్తి, ఎంపీటీసీ శ్రీనివాస నాయుడు,బొంతల నాగేశ్వర,మాజీ టిడిపి మండల అధ్యక్షుడు పాపా నాయుడు మరియు ఏదోటి రాజశేఖర్ నాయుడు, నరసింహులు నాయుడు, రవి కుమార్ రాజు, పెంచల్ రెడ్డి,చిట్వేల్ మండలంలోని టీడీపీ నాయకులు , కార్యకర్తలు,గ్రామస్తులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేశారు.





## ప్రధానోపాధ్యాయుడి సేవలకు ప్రత్యేక గుర్తింపు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** ప్రధానో పాధ్యాయులు సి జి కె రామచంద్ర రాజుపాఠశాలఅభివృద్ధికిచేసినకృషి, సేవలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని ప్రస్తుత ప్రదానో పాధ్యాయులు చంద్ర శేఖర్ పేర్కొన్నారు.మండల పరిధిలోని తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పని చేస్తూ ఇటీవల బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు సి జి కె రామ చంద్ర రాజు, ఉపాధ్యాయులు ఉమా శంకర్, రమేష్ లకు బుదవారం పాఠశాల లో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ బదిలీ అయిన రామచంద్ర రాజు పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసి తననైన ముద్ర ను అభివృద్ది రూపంలో పాఠశాలలో వదలి వెళ్ళారని, ఈ పాఠశాల , ఈ గ్రామం ఆయన సేవలను కలకాలం గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఉమా శంకర్ , రమేష్ చేసిన కృషిని కొనియాడారు. మీరు ఈ పాఠశాలతోఏర్పరుచుకున్న అనుబంధం ఎనలేనిదని విద్యార్థుల భావోద్వేగాలే దీనికి నిదర్శనమని కొనియాడారు. పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ గుండమ్మ,ఉపాధ్యాయులు , విద్యార్థులు బదిలీ ఉపాధ్యాయులను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మా నించి మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు.

# గరుడ వాహన వితరణ

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం తాళ్లపాక గ్రామపంచాయతీలో బుధవారం చెన్నకేశవ స్వామి దేవాలయానికి గరుడ వాహనాన్ని ఆ ఊరి సర్పంచ్ గౌరీ శంకర్ మరియు అతని భార్య శాంబోయిన నాగమణి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ పాలకవర్గం తొలి సమావేశం



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి అధ్యక్షతన కార్యదర్శి హరినాథ్ ఉపాధ్యక్షులు డైరెక్టర్లతో మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొన్ని అంశాలు తీర్మానించబడినవని చైర్మన్ పురం రామమ్మూర్తి అన్నారు. 1)వ్యవసాయ మార్కెట్ కమిటీ వారికి మంజూరైన రైతు బజార్ పనులు త్వరగతిన నిర్మించుటకు మరియు నిధులు మంజూరు చేయుట, 2) వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయమున కు 2025 మే నెల వరకు వచ్చిన ఆదాయము మరియు పరిశీలించి ఆమోదించుట, 3) తిరుపతి రోడ్డు మార్గంలోని గూడ్రేవుపల్లి పంచాయతీలో 760/6లో రెండు ఎకరములు స్థలము కలిగి ఉన్నదని ఆ స్థలములో కోల్డ్ స్టోరేజ్ నిర్మించుట, 4) కె.వి పల్లి మండలంలోని రైతులకు సౌకర్యం కోసం సబ్ మార్కెట్ యార్డ్ నిర్మించుటకు సర్వేనెంబర్ 580లో ఆరు పాయింట్ 26 ఎకరముల స్థలములో నిర్మించుటకు నిధులు మంజూరు, 5) పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న 16.0ఐ 16.0 సైజులో అన్న క్యాంటీన్ నిర్మించుటకు స్థలమును లోభవనము నిర్మించుటకు వైద్య ఆరోగ్యశాఖ వారికి స్వాధీన పరుచుట,6) చిత్తూరు రోడ్డు మార్గంలోని ఎర్రగుంట్ల పల్లె పంచాయతీ నెట్టిబండ దగ్గర రైతులకు సౌకర్యార్థము పశుసంవర్ధక శాఖ వారి ఆధీనంలో ఉన్న ప్రభుత్వ స్థలము సర్వేనెంబర్ 565 లో 10 ఎకరాలు స్థలమును వ్యవసాయ మార్కెట్ కమిటీ పీలేరు వారికి అన్యాక్రాం తము జరుగుతుందని శ్రీయుత సంయుక్త పశుసంవర్ధక శాఖ సంచాలకులు వారికి లేఖలో పంపుట,7) వ్యవసాయ మార్కెట్ కమిటీ పీలేరు ప్రధాన కార్యాలయం భవనము నందు రిపేరు చేయుటకు అంచనాలు తయారు చేసి పం పించుట8) మునుపటి సమావేశము నందు తీర్మానించిన అంశాలను తెలియజేయుట, వీటన్నిటిని సంబంధిత అధికారులకు పంపించి కార్యాచరణలో చేపట్టినట్లు బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రస్తావిం చారు. వీటన్నిటిని ఆచరణలోకి తీసుకొచ్చి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు అండగా నిలబడతారని ఆయన ఈ కమిటీ ద్వారా అందరిని తెలియజేశారు. మార్కెటింగ్ సంచాలకులు కడప కమిషనర్, వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు, సంబంధిత అధికారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి లేఖలు పంపడం జరిగిందని చైర్మన్ రామమూర్తి అన్నారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో మొదటి కమిటీ సమావేశం జరిగిన సందర్భంలో డైరెక్టర్లందరికీ శాలువాలతో సన్మానించడం జరిగింది. ప్రతి ఒక్కరూ రైతు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకరించి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన అందరిని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేంద్ర రెడ్డి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి హరినాథ్, డైరెక్టర్లు ఆదర్శ రైతు అమర్నాథ్ రెడ్డి, గోళ్ళ కిషోర్ నాయుడు, కలప రవి, పి రహంతుల్లా,రమాదేవి, లక్ష్మీకాంతమ్మ, సుబ్బయ్య, మల్లెల సాధన, వనిత, జె అనురాధ, కృష్ణమూర్తి, ఎం రజనీశ్రీ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వితంతు మహిళ ఆత్మహత్య



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని కుమ్మరిపల్లి పంచాయతీ మన్నేరు వాండ్ల పల్లె చెందిన మన్నేరు లత (38) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారుపోలీసులనువివరాలు మండలం లోని కుమ్మరపల్లి పంచాయతీ మన్నేరు వాళ్ల పల్లెకు కూడా చెందిన వితంతువు మన్నేరు లత ను అదే గ్రామానికి చెందిన ఏనుగుల శివ అనే వ్యక్తి గతకొంతకాలంగా తనకు లొంగిపోయి ప్రేమిం చాలని లేకపోతే తాను చనిపోతాననివేధిస్తూఉండడంతోఈ విషయం కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి అస్మార్క స్థితిలోకి వెళ్లడంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్ల సలహా మేరకు వేలూరు సిఎంసిఆసుపత్రికి తరలించారు ఆమె చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు ఆసుపత్రి నుండి మృతికి గల కారణాలు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లండి



**పీలేరు మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు డోర్ టు డోర్ ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ రాబోవు రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. అందులో భాగంగా పీలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపుమేరకు ఆయన బుధవారం నుండి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జిలు, అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలకు సదస్సు నిర్వహించి అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు బుధవారం న ఉదయం 6 గంటల నుండి వారి వారి మండలాలు గ్రామాలు పరిధిలో యుద్ధ ప్రాతిపదికనగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమాలు వివరిస్తూ మరి వారి సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా పీలేరు పట్టణంలోనిసైనిక్ నగర్‌లో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబు రెడ్డి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌరవ అధ్యక్షులుకొత్తపల్లిశ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ 1 కో కన్వీనర్ గుర్రం నరేష్, రామ్‌కుమార్‌రెడ్డి,యూనిట్‌కన్వీనర్‌జయచంద్రారెడ్డిసీనియర్ నాయకులు కృష్ణయ్య, పురుషోత్తం రెడ్డి,(జయన్న), బూత్ కన్వీనర్స్ రెడ్డి ముని,అబ్బవరంసురేష్,హనీఫ్ షరీఫ్ విజయ్ టీఎన్‌ఎస్‌ఎఫ్ ముబారక్ ఏఎంసీ డైరెక్టర్ కృష్ణమూర్తి (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో ఘనంగా ప్రతిష్టించిన పీర్లు



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరులోని నెహ్రూ వీధి జెండా మాను వద్ద ఉన్న పీర్ల చావిడిలో మూడు రోజులకు మునుపు మేళ తాళాలతో పీర్లను నిర్వాహకులు ప్రతిష్టించారు. ఆరవ తేదీ ఆదివారం ఈ పండుగ ముగియనున్నది. హజరత్ ఇమామ్ హసన్ ఇమామ్ హుస్సేన్ అనే అన్నదమ్ముల వీరమరణం గాద .సుమారు 600 సంవత్సరాల మునుపు భారతదేశంలో ముస్లింలకు యూదులు లకు మతపరమైన విద్వేషాలు వచ్చాయి. వీరి మధ్య పది రోజులు పటు యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో యువకులైన ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ పది రోజులు పాటు పోరాడి వీరమరణం పొందారు. వీరి జ్ఞాపకార్థంగా పది రోజులు పాటు పీర్ల రూపంలో వాటిని మఖాన్ లలో ప్రతిష్టించి ప్రార్థనలు చేస్తారు. పదవరోజు వీరిద్దరి జ్ఞాపకార్థంగా పెద్ద ఎత్తున పీర్లను ఊరేగింపు జరిపిసమీపంలోనిజలాశయాలలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగను హిందూదేశంలోని అన్ని రాష్ట్రాలలో జరుపుతారు. ప్రత్యేకించి హైదరాబాదులో పలు ప్రాంతాలలో అత్యంత వైభవంగా జరుపుతారు. ఈ పండుగ సంవత్సరానికి ఒకసారి వస్తుంది. వీటి నిర్వహణకు ముస్లిం రాజులు పీర్ల మాన్యం పేరుతో భూములను కేటాయించారు. అదేవిధంగా పీలేరు మండలంలో సుమారు పది ఎకరాల పీర్ల మన్యం భూమి ఉన్నది. ప్రతి సంవత్సరం నిర్వాహకులు అత్యంత వైభవంగా ఈ పండుగను జరుపుతారు.

# క్షయ వ్యాధిగ్రస్తూలకు పౌష్టి కహారం పంపిణీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ వెంకట నరసయ్య బుధవారం నాడు క్షయ వ్యాధితో బాధపడుతున్న క్షయ వ్యాధి గ్రాస్తులకు పౌష్టి క ఆహార కిట్ లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధి ముఖ్యంగా గాలి తుంపర్ల ద్వారా వ్యాధి వ్యాపిస్తుందని, వ్యాధి నిరోధక శక్తీ లోపించి నప్పుడు వ్యాధి బయట పడుతుందని, చికత్స మరియు సరైన పోస్టిక ఆహారం తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని నివారణ చేయవచ్చని తెలిపారు. క్షయ వ్యాధి కారణంగా ప్రతి నిముషనికి ఒకరు చని పోతున్నారని ఎవరైనా దాతలు ఉంటే క్షయ వ్యాధి గ్రాస్తులను దత్తత తీసుకొని నిక్షయ మిత్రగా వారికీ పౌష్టిక ఆహారాన్ని అందించి క్షయ వ్యాధి రహిత సమాజం కోసం అందరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక అంటూ వ్యాధి అని రెండు వారాలకు మించి దగ్గు జ్వరం, సాయంత్రం వేళలో జ్వరం సాయంత్రం వేళలో చెమటలు పట్టడం ఛాతిలో నొప్పి గళ్ళలో రక్తం పడడం అలసట వంటి లక్షణాలు వుంటాయని దగ్గరలో ఉన్న అన్నీ ప్రభుత్వ ఆసుపత్రులల్లో ఉచితంగా పరీక్షలు నిర్వహించి, చికిత్స ఉచితంగా అందిస్తారని తెలియ చేసారు. అలాగే జిల్లా లెప్రసీ, టీబీ ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ రమేశబాబు మాట్లాడు టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటెన్స్ ఫైడ్ టీ. బి ప్రోగ్రాం జిల్లాలో జరుగుతుందని క్షయ వ్యాధి నిర్ధారణ కోసం వైద్య సిబ్బంది ఇంటి దగ్గరికే వచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నారని, అనుమానం వున్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే నిక్షయ్ మిత్రాలుగా చేరి క్షయ వ్యాధి గ్రాస్తులకు పౌష్టికహారాన్ని అందించిసహాయపడాలనితెలియచేసారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం కోఆర్డినేటర్‌చెన్నారెడ్డి,ఎంపీహెచ్‌శ్రీనివాసులు, సూపర్వైజర్ నాగేశ్వర, పీపీఎం కో ఆర్డినేటర్ ప్రణీత్ డాటప్లస్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# జూలై 9వ తేదీన సారత్రిక సమ్మెలో వీఆర్ఏలు పాల్గొనండి



### సిఐటియు నాయకులు సిహెచ్ చంద్రశేఖర్

**రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని మండల డెవలప్మెంట్ కార్యాలయం ఆవరణంలో బుధవారం సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చంద్రశేఖర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9న సార్వత్రిక సమ్మెలో వీఆర్ఏలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లేబర్ కోడులుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో గ్రామ సేవకు లసంఘం, వీఆర్ఏలు పాల్గొనాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని పోరాటం చేస్తుంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పని గంటల పెంచి, జీతాలు తగ్గిస్తున్నారన్నారు. కార్మికుల పోరాడే సాధించుకున్న, 44 చట్టాలను, అందులో 29 చట్టాలను, నాలుగు లేబర్ కోడలుగా, మార్చి, కార్మికులకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం, 8 గంటల పనిని, 12 గంటలకు మార్చడం, రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనిని 10 గంటలకు పెంచడం. దుర్మార్గం అన్నారు. ఎనిమిది గంటల పనిని కొనసాగించాలన్నారు. రాత్రి డ్యూటీలో మహిళలు నియమించడం విరమించుకోవాల న్నారు. వీఆర్ఏలకు తెలంగాణ మాదిరి, పే స్కేల్ అమలు చేయాలన్నారు. పోరాడి సాధించుకున్న, 300 డిఏని, గత ప్రభుత్వం రికవరీ చేసిందని, దాన్ని తిరిగి వీఆర్ఏ ఖాతాలో జమ చేయాలన్నారు. జీతంలో కరోనా కాలంలో పట్టుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలన్నారు. పనిచేసిన కాలానికి రెండు నెలల జీతం, తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నామినేలను, రెగ్యులర్ గా నియమించాలన్నారు. అక్రమంగా వేస్తున్న నైట్ వాచ్మెన్ డ్యూటీలు రద్దు చేయాలన్నారు.ఖాళీగా ఉన్న, వీఆర్వో, అటెండర్, వాచ్మెన్, డ్రైవర్ పోస్టులను, అర్హత కలిగిన వారితో భర్తీ చేయాలన్నారు. ఆరో తేదీ సమ్మె జయప్రదానికి, బైక్ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం, వీఆర్ఏల నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చంద్రశేఖర్ ప్రకటించారు. అధ్యక్షులుగా, కనుపర్తి. మణి, ప్రధాన కార్యదర్శిగా, కలిశెట్టి లక్ష్మీకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సి.కుమార్, వర్కింగ్ సెక్రటరీగా, కే పద్మాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, బత్తల సుబ్రమణ్యం,కోశాధికారిగా,యు.సురేంద్ర,ఉపాధ్యక్షులుగా, ఇ.బలరాం,పి.రేవతి, ఎం శివయ్య, కే వెంకటమ్మ. సహాయ కార్యదర్శులుగా, ఎన్ రాజా, ఎన్ రవికుమార్, కే.రామచంద్రయ్య, బి.బాలాజీ, మారు కొండయ్య.మరో15మంది,కమిటీసభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగా ఉండాలి

### – సీఐ జీవన్ గంగానాథ్ బాబు సూచనలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగా ఉండాలని సీఐ జీవన్ గంగానాథ్ బాబు సూచించారు. బుధవారం సుంకు జూనియర్ కళాశాల నందు యాంటీ డ్రగ్స్,సైబర్ క్రైమ్,మైనర్ డ్రైవింగ్ మరియు శక్తి యాప్ గురించి అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని,వాటికి బానిసైతే భవిష్యత్తు అంధకారంలోకి వెళుందన్నారు.అదేవిధంగా ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమైపోయా యని,వాటి పట్ల అప్రమత్తంగాఉండాలన్నారు.ఓటీపీల పేరు తోఖాతాలలోనగదుమాయంచేస్తార న్నారు. మత్తుపదార్థాలు,ర్యాగింగ్‌వంటివి మీపరిసరాలలోఎక్కడైనాజరిగితేమాదృష్టికి తీసుకురావాలనితెలిపారు.సుంకు కాలేజ్ ప్రిన్సి పల్ మంజునాథ్‌విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు, విద్యార్థినుల కోసమే శక్తి యాప్ : ఎస్సై నరసింహుడు..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట గురుకుల పాఠశాలలో బుధవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,.ఆదేశాల మేరకు ఎస్సై నరసిం హుడు పాఠశాల విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నిషేధ చట్టం, శక్తి మొబైల్ యాప్ ఆవశ్యకత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థినులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేకంగా మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే "శక్తి యాప్" ఆవశ్యకత, చట్టపరంగా మహిళలకు ఉన్న హక్కులు తదితర విషయాల గురించి అవగాహన కల్పించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి ప్రతి విద్యార్థినికి అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు తప్ప ఇతరులు శరీరంలో ఎక్కడెక్కడ తాకితే అది బ్యాడ్ టచ్ అయ్యే అవకాశముందనే విషయం వివరించారు. ఎవరైనా బ్యాడ్ టచ్ చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే గట్టిగా అరవాలని, అక్కడి నుండి తప్పించుకోవాలని సూచించారు.ఆవిషయంఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాల న్నారు. మహిళలు, విద్యార్థినులు ఏదైనా అనుకోని పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, పోలీసు శాఖ తక్షణ సహాయం పొందేందుకు "శక్తి మొబైల్ యాప్" ఎంతో ఉపయోగ పడుతుంది. ఈ యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే సంబంధిత పోలీస్ సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని సహాయం అందిస్తామని వివరించారు. మహిళలు, విద్యార్థినులు తప్పక "శక్తి యాప్" వారి మొబైల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నరసింహులు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# డయేరియా నివారణకు సమీక్ష : ఎంపీడీవో రాధాకృష్ణ

**నందలూరు మేజర్ న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాధకృష్ణ మరియు డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ మరియు ఆర్. డబ్ల్యూ.ఎస్. ఎ ఇ రమణ తి కలసి మండలం లోని అన్ని పంచాయతీలను వారి మంచి నీటి నిల్వ వలన చాలా ప్రమాదకరజబ్బులువచ్చేఅవకాశం ఉంటుంది, ముఖ్యంగా డయేరియా వంటి ప్రమాద జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని స్థానిక సచివాలయం ఇంజనీర్ లతో కలిసి చేతి పంపు , నీటి ట్యాంకు వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి సూచనలు జారీచేశారు.డయేరియా వ్యాధి వలన మనిషి చాలా నిరసం గా చేస్తుందని, కావున మనం త్రాగే నీటిని కాచి చల్లార్చి తాగే పద్ధతులు అలవర్చుకోవాలనిప్రజల్లోఅవగాహన కల్పించే భాధ్యత పంచాయతీ అధికారుల మీద ఉంటుందిఅనిఎంపీడీవోరాధాకృష్ణ తెలిపారు.



# నాలుగు జిల్లాలలో నిండా మునిగిన మామిడి రైతులు



**కేవి పల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య , కడప, తిరుపతి, చిత్తూరు జిల్లాలలోని మామిడి రైతులు ఆ పంట ను కొనుగోలు చేసిన వ్యాపారస్తులు ధరలు లేకపోవడంతో నిండా మునిగారు. ప్రతి సంవత్సరం మామిడి పూత డిసెంబర్ నెల నుండి ప్రారంభమవుతుంది శివరాత్రి నాటికి శివలింగం అంతటి పిందెలు ఉంటాయి. ఈ సంవత్సరం మాత్రం జనవరి తర్వాత మామిడి పూత వచ్చింది. చెట్టు నిండా ఆకు కనపడని పూత వచ్చింది. రైతులు వ్యాపారస్తులు సంబరపడిపోయారు. పూత నిలవడానికి ట్యాంకర్ల ద్వారా మందులు పిచికారి చేశారు. ఒక్కొక్క ట్యాంకర్ ధర 8వేల నుండి10 వరకు ఉంది. పిందెలు నిలవడానికి రెండుసార్లు మందులు పిచికారి చేశారు అయితే భూగోళిక వాతావరణ ప్రభావంతో పూత మొత్తం రాలీ 20% మాత్రం మిగిలింది. అయినప్పటికీని రైతులు వ్యాపారస్తులు అధైర్య పడలేదు. ధరలు బాగా ఉంటాయని డిమాండ్ ఎక్కువగా ఉంటుందని ఆశించారు. ఒక టన్ను కాయలు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ఉంటుందని అనుకున్నారు. వారి ఆశలు అడి ఆశలు అయ్యాయి. నాలుగు సంవత్సరాలకు మునుపు మామిడికాయలను అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేవారు. రైల్వే కోడూర్ మామిడి ఎగుమతులకు ప్రసిద్ధి , బాంబే, కోల్‌కత్తా,ఢిల్లీ, హర్యానా మహారాష్ట్ర తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలో నుండి వ్యాపారస్తులు కోడూరులో ఉంటూ రెండు నెలలపాటు కాయలను కొనుగోలు చేసి లారీల ద్వారాగూడ్స్‌లుద్వారావారి వారి ప్రాంతాలకు పంపేవారు. ఈ కాయలలో మలుగూబ తోతాపురి, చెరుకు రసం, ఖాదర్, పీతర్, మనోరంజన్, తోతాపురి, ఇమామ్ పసంద్, మల్లికా, బేనిషా, కేసర్, దసేరి, లంగాడా, వంటి రకాలు ఉన్నాయి. ఈ రకాల అన్నింటిని వ్యాపారస్తులకు కొనుగోలు చేసి వారి ప్రాంతాలకు పంపుతుంటారు. తోతాపూరి కాయలు మాత్రం రసాలకు పనికి వస్తాయి. రసాల కోసం కొనుగోలు చేసే ఫ్యాక్టరీ యజమానులు వాటిని కొనుగోలు చేయడం లేదు . ఫలితంగా ఆ కాయలను కిలో రెండు రూపాయలకు కూడా కొనుగోలు చేసేవారు లేరు. మామిడికాయల ధరలు గణనీయంగా పతనమైన విషయాన్ని తెలుసుకున్న జిల్లా అధికారులు కిలో మామిడికి నాలుగు రూపాయలు ఉచితంగా ఇస్తామని ఆ డబ్బు రైతు ఖాతాలో వేస్తామని ప్రకటించారు. ఫ్యాక్టరీ యజమానులు కొనుగోలు చేయుటకు ముందుకు రాకపోవడంతో కాయల వయసు పెరగడంతో అవి రాలిపోతున్నాయి. వారు వాటిని కోసి ట్రాక్టర్లో వేసి మండిదగ్గరికితీసుకు పోవాలంటే ట్రాక్టర్లో బాడుగ కూలీల రేటు అంచనా వేసుకుని గిట్టుబాటు కాకపోవడంతో వాటిని తోటలోనే వదిలేశారు. ఉపాధి హామీ పథకం కింద భూములు ఉన్న రైతులకు ప్రభుత్వం మొత్తం సబ్సిడీతో చెట్లు నాటే పథకాన్ని ప్రవేశపెట్టడంతో రైతులు తమ తమ భూములలో మొక్కలు ఎక్కువ విస్తీర్ణంలో నాటారు . మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా ఈ పథకం ముందున ఎక్కడి పంటలు అక్కడే కొనుగోలు చేయడంవల్లఈప్రాంతరైతులు ఎక్కువగా నష్టపోతున్నారు.





# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ - ఏడాది సూపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్య క్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**సంబేపల్లి మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏడాది సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా దేవపట్ల , రౌతు కుంట గ్రామాలలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. దేవపట్ల గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు టిడిపి జెండా ఆవిష్కరించారు అనంతరం డోర్ టు డోర్ కార్యక్రమం లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లో 6 మండలాల్లో జలజీవన్ మిషన్ కింద 240 కోట్ల రూపాయలతో910 పల్లెలకు త్రాగునీరు కల్పించినట్లు తెలియజేశారు. పేదల ఆరోగ్యమే భాగంగా రాయచోటి 29 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 33.96 కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపడం జరిగింది అన్నారు పి ఎం జి ఎస్ వై పథకం కింద 12 .85 కోట్లతో సంబేపల్లి రామాపురం రాయచోటి గాలివీడు మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు రైతుల సంక్షేమమే భాగంగా వ్యవసాయ పరికరాల కోసం 145 మంది రైతులకు 30 లక్షల రూపాయలవ్యయంతోవ్యవసాయపనిముట్లను అందించడం జరిగిందన్నారు. ఈ ఐదేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజాసేవలో మమేకమై ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు రౌతుకుంట గ్రామం దీన్ని మీద పల్లె ప్రాథమిక పాఠశాల పై భాగంలో ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు ఉండడంతో స్పందించిన మంత్రి తక్షణం వైర్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. డోర్ టు డోర్ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు దేవపట్ల గ్రామంలో మహిళలు బోర్లు వేసిన నీరు పడలేదని ఆయన దృష్టికి తీసుకురావడంతో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యమ్న ఏర్పాట్లు చేపడుతానని మహిళకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ పరీక్ష ఫలితాలలో మెరిసిన శ్రీ సాయి ఇంజనీరింగ్ విద్యార్థులు








**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల( అటానమస్ ) తృతీయ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక శాతం మార్కులు సాధించారు. ఈసందర్భంగాశ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలాగే యూనివర్సిటీ విడుదల చేసిన తృతీయ సంవత్సర ఫలితాలు యందు కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ పరిధిలో కళాశాలను అగ్రస్థానంలో నిలబెట్టారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను కళాశాల అధ్యాపకులను అభినందిం చారు. తృతీయ సంవ త్సర రెండవ సెమిస్టర్ ఫలితాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో సయ్యద్ సనా సాజియా 94.94 శాతం తో మొదటిర్యాంకు,కలకడ సఫియా 89.89 శాతంతో రెండవ ర్యాంకు, పఠాన్ ముస్కాన్ 89.46 శాతంతో మూడవ ర్యాంకు మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి షేక్ మూలింటి సబిహ 89.5 శాతంతో మొదటి ర్యాంకు, ఎస్ హుమేర 87 శాతంతో రెండవ ర్యాంకు,ఎం. వెంకట పవిత్ర 86శాతంతో మూడవ ర్యాంకు సాధించారని తెలియజేశారు. కళాశాలలో అకాడమిక్ అంశాలతో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ రీజనింగ్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ కల్పించి ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్నామని తెలియజేశారు. ఫలితాల యందు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి .బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటరమణ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగాధిపతి శుభహాన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కరుణాకర్ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందించారు.

## సుపరిపాలనే కూటమి లక్ష్యం



దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి జనం బాట పట్టి.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.సమస్యలనూ తెలుసుకున్నారు. పాడైన రోడ్లు బాగుపడడం, కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం, పెరిగిన సంక్షేమ పింఛను, తల్లికి వందనం, ఉచిత వంట గ్యాస్ వంటి పథకాల అమలు నేపథ్యంలో జనంలోకి వెళ్లి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దినేష్ రెడ్డి , బూత్ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, కెఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంలో వ్యక్తి మృతి



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వంగిమల పంచాయతీలో నల్లపర్వతయ్య పల్లికి చెందిన పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి (70) అనుమానాస్పదములో మృతి చెందినట్లు స్థానిక సమాచారం. వివరాలు ఇలా ఉన్నాయి మంగళవారం ఉదయం ఊరు బయట రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సుబ్బారెడ్డి తన సొంత మామిడి తోటలోకి వెళ్లారని, ఎంతసేపు తిరిగి ఇంటికి రాకపోవడంతో మంగళవారం సాయంకాలం కుటుంబ సభ్యులు బంధువులు తోట దగ్గరికి వెళ్లి చూడగా మోటార్ స్టార్టర్ దగ్గర రక్తం మడుగులో మృతి చెంది ఉన్నాడని తెలిపారు. వెంటనే శవాన్ని ఇంటికి తీసుకువచ్చారు. బుధవారంఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై నరసింహారెడ్డి, రూరల్ సీఐ వరప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి సుబ్బారెడ్డి మృత దేహాన్ని పరిశీలించారు. పలు అనుమానాలు వ్యక్తం కావడంతో సుబ్బారెడ్డి కి సంబంధించి కుటుంబ సభ్యులు, బంధువులనువిచారించారు. కరెంటు తీగలు తగులుకొని మృతి చెందాడని కుటుంబ సభ్యులుతెలిపారు. మృతి చెందిన సుబ్బారెడ్డికి తలకు కాళ్లకు గాయాలు ఉండడంతో స్థానికులు కొందరు సుబ్బారెడ్డి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేయడంతో రూరల్ సిఐ వరప్రసాద్ సిబ్బందితో మామిడి తోటలోకి వెళ్లి పరిశీలించారు, సుబ్బారెడ్డి కి సంబంధించి బట్టలు చెప్పులు రక్తపు మరకలును ఆయన పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటికి తరలించడం జరిగింది. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** రాష్ట్రడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మార్ఫింగ్ ఫోటోలతో అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టుచేయాలని జనసేన నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పేటీఎం మండలానికి చెందిన కన్నెమడుగు సురేష్ డిప్యూటీ సీఎం పై అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియా, ఫేస్ బుక్ లో విడుదల చేశాడని వెంటనే అరెస్టు చేసి విచారణ చేయాలని జనసేన మండల నాయకుడు ఎద్దుల నరసింహులు, టిడిపి నాయకుడు బేరి శ్రీనివాసులు, పవన్ రెడ్డి, మనోహర్, సోమశేఖర్ రెడ్డి తదితరులు ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డికి లిఖిత పూర్వపు ఫిర్యాదు చేశారు

## వైద్య,ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌ని కలిసిన భువనేశ్వరి సత్య



**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** ఏపీ వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని బుధవారం విజయవాడలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన బిజెపి నాయకులు భువనేశ్వరి సత్య, జబ్బల శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖను మంత్రి సత్యకుమార్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాల మేరకు ఆయన పని చేస్తున్నారని కొనియాడారు.ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన పూర్తి చేసుకోవడంతో మదనపల్లి నియోజకవర్గంలో తాము నిర్వహించిన కార్యక్రమాలను మంత్రికి వివరించగా ప్రశంసించారన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారన్నారు.అదేవిధంగా మంత్రి మమ్మలని ఎంతో ఆప్యాయంగా పలకరించారని భువనేశ్వరి సత్య వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గోకుల్ తదితరులు పాల్గొన్నారు

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి

నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# చైతన్య సంస్థలో పూర్వ విద్యార్థిచే అన్నవితరణ




– ప్రశంసించిన సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో పూర్వవిద్యార్థి వంశీ రెడ్డి తన పుట్టినరోజుని పురస్కరించుకొని సంస్థలోని పిల్లలకు మరియు వృద్ధులకు పోషక విలువలతో కూడిన మాంసాహార అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ రమాదేవి,మద్దిరెడ్డిల కుమారుడు కుటుంబ పరిస్థితులు, పేదరికం వల్ల చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో ఎనిమిదవ తరగతి నుంచి ఇం టర్మీడియట్ వరకు చదువుకొని తర్వాత ఐటిఐ విద్యను అభ్యసించి ఎలక్ట్రిషనుగా ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం ఎలక్ట్రిషనుగా విధులు నిర్వహిస్తూ తన తల్లిదండ్రులని పోషిస్తున్నాడన్నారు. తమ సంస్థలో విద్యను అభ్యసించి నేడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుని,ఇవాళ తన పుట్టినరోజు వేళ అన్న వితరణ చేయడం ప్రశంసనీయమన్నారు. వంశి రెడ్డి హార్దిక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజ మ్మాల్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణ చరణ్ ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీల ఏకగ్రీవం హర్షనీయం : అబ్జర్వర్ దినేష్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో కార్యకర్తల అభీష్టమే శిరోధార్యంగా ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో జరిగిన క్షేత్రస్థాయి పరిశీలనలో మండలంలోని 21 పంచాయతీలలో గ్రామ కమిటీలను ఏకగ్రీవం చేయడం హర్షనీయమని రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్ రెడ్డి ప్రశంసించారు. బుధవారం ఆయన నియోజకవర్గ పరిశీలకులు సోమశేఖర్, మండల పరిశీలకుడు రెడ్డప్ప ఆధ్వర్యంలో మండలంలో సుడిగాలి పర్యటనచేసిక్షేత్రస్థాయిలో గ్రామ కమిటీ సభ్యులతో మమేకమై పార్టీ పటిష్టతకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో వైకాపా అరాచకం, దౌర్జన్యాలు, విచ్చలవిడిగా మద్యం, డబ్బు వెదజల్లడంతోపాటు మన పార్టీలోని కొందరు కోవర్టు లతో స్వల్ప తేడాతో ఓడిపోవడం బాధాకరమన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకుపోతోందని తంబళ్లపల్లె ఇన్చార్జి యువ కెరటం జయ చంద్రారెడ్డి చేస్తున్న కృషికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఆయనకుచేయూతనిచ్చి తంబళ్లపల్లె అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ప్రతి టిడిపి కార్యకర్త ఐకమత్యంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఓ సైనికుడిలాపోరాడాల్సిన సమయం ఆసన్నమైందని నేటి నుండే కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గడపకు చేర్చే బాధ్యత మీదేనన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు మీ ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి తో పాటు పార్టీ మీకు అండగా ఉంటుందని భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేసే అవినీతి వైకాపాను తంబళ్లపల్లె నుండి తరిమి కొట్టాలని సూచించారు. ఆయనవెంటమండలటిడిపిఅధ్యక్షుడురెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు బేరిశ్రీనివాసులు,రెడ్డి కోట బిఎంఆర్, పురుషోత్తం, మీసాల భాస్కర్ నాయుడు, టిడిపి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మామిడి రైతులను రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

– ధరల పతనంతో రైతులు పరిస్థితి దయనీయం – వైకాపా మదనపల్లె సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రభుత్వాన్ని కోరారు. మామిడి రైతుల దుస్థితిపైన బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశా రు. ధరలు లేక చెట్లలోనే తోతాపురి,నీలం తదితర కాయలు అలాగే వదిలేయడంతో కాయలు మాగి నేలరాలాతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచెట్లలోనే ఉండి రాలేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితులు రైతుల దీనస్థితికి నిదర్శనమన్నారు. ధరలు లేక రైతాంగం పడుతున్న కష్టాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకుగిట్టుబాటు ధరలు లేక రైతులు విలవిలలాడుచున్నారన్నారని,గతంలో ఎన్నడూ చూడని విధంగా మామిడిని తోటల్లోనే వదిలేయ డం,పీకిన కాయలు అమ్ముడుపోక రోడ్లపైనే పారేయడం వంటి గడ్డు పరిస్థితులను ఎన్నడూ చూడలేదన్నారు. తోతాపురి మామిడి కాయ ధరలు కిలోకు రూ.4 ఇవ్వక తోటల్లోనే రైతులు వదిలేస్తు ఒడడంబాధాకరమన్నారు. కాయలనుకోసి మార్కె ట్లకు తరలించినా కోతల కూలీలు,రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదన్నారు. మామిడి రైతులకు ప్రభుత్వం అన్నిరకాల సహాయం చేయాలని,ధరల స్థిరికరణ నిధి ఏర్పాటు చేసిన ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



# ప్రైవేట్ పాఠశాలలపై తీసుకుంటున్న ఏకపక్ష చర్యలపై రాష్ట్రవ్యాప్త నిరసన

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల తరపున, ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు పునరుద్ధరణను 8 సంవత్సరముల నుండి 10 సంవత్సరాలకు పొడిగించినందుకు మరియు ప్రతిభా అవార్డులలో మా విద్యార్థులను కూడ చేర్చినందుకు, తల్లికి వందనం పథకం మా తల్లిదండ్రులకు కూడా ఇచ్చినందుకు మన రాష్ట్ర ప్రభుత్వానికి ఆం.ప్ర. రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్లు తరపున అన్నమయ్యజిల్లా ఏ పి పి యు ఎస్ఎంఏకార్యదర్శిఆర్‌వెంకటేశ్వర రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అయితే, కొంతమంది అధికారులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై అతిగా స్పందించడం పాఠశాలల పై 3 మెన్ కమిటీలు, తనిఖీలను అమలు చేయడం చాలా దురదృష్టకరం అని వారు అన్నారు. కొన్ని ఏకపక్ష వార్తలు లేదా కొంతమంది వ్యక్తుల లేఖలు లేదా తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా, ఎప్పటికప్పుడు నోటిసులను జారీచేయటం వాటిని వెంటనే అమలు చేయమనడం, కొంతమంది ఫీల్డ్ అధికారుల నుండి అగౌరవకరమైన సందేశాలు మరియు హెచ్చరికలు వంటి చర్యలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలలో తీవ్ర వేదనను కలిగిస్తున్నాయి. మరియు వారి పరిపాలనకు అంతరాయం కలిగిస్తున్నాయి, తద్వార వారి సిబ్బంది విద్యార్థులను కలవరపెడుతున్నాయి అన్నారు. కొంతమంది అధికారులు తీసుకున్న అన్యాయమైన ఏకపక్ష నిర్ణయాలు – ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలను12.1. దరఖాస్తుదారులను తగిన ధృవీకరణ లేకుండా చేర్చుకోవాలని బలవంతం చేయడం, పాఠశాలలను షోకాజ్ నోటీసులతో వేధించడం, గుర్తింపును రద్దు చేస్తామని బెదరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు గురువారం, అంటే జులై 3, 2025న మూసివేయబడతాయి అని తెలిపారు. ప్రభుత్వం మా వేదన అర్థం చేసుకుని, సమస్యలను పరిష్కరించాలని మా హక్కులను కాపాడవలెనని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. నియమాలను సరిగ్గా పరిశీలించకుండా ఎటువంటి నోటిసులు మరియు చర్యలకు ఉపక్రమించరాదని అధికారులను అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం పై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఆంధ్రప్రదేశ్లోని 55% కంటే ఎక్కువ మంది విద్యార్థులకు సేవలందిస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 85% స్కూల్స్, ప్రభుత్వం చేసే ఖర్చులో (పిల్లవాడికి సంవత్సరానికి 90,000 రూపాయలు) మూడవ వంతు కన్న తక్కువఫీజులకేనాణ్యమైన విద్యను అందిస్తునందుకు మేము గర్విస్తున్నాము అన్నారు. ప్రైవేట్ పాఠశాలల నిర్వహణకు ఏదైనా అంతరాయం ఏర్పడితే అది 10,000 మంది యాజమాన్యాలను ప్రభావితం చేయడమే కాకుండా, దాదాపు 3 లక్షల మంది సిబ్బందిని మరియు 40 లక్షల మంది విద్యార్థులను కూడ ప్రభావితం చేస్తుంది, కావున ఇటువంటి ఏకపక్ష చర్యలను అమలు చేసే వారిదే దీనికి పూర్తి బాధ్యత వహించాలని ఆం.ప్ర. రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ ఆర్. వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

# ఖరీఫ్‌లో అనువైన పంట సాగులు చేపట్టండి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితులకు అనువైన పంట సాగులో చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ తెలిపారు బుధవారం శెట్టిపల్లి గ్రామం అడవి కమ్మపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వరి సాగులో కేఎన్ఎం 1638 రకం మంచి దిగుబడి ఇస్తుందని తెలియజేశారు అలసంద, తిరుపతి నారాయణ రకాలను సాగు చేసుకోవాలని తెలియజేశారు రైతు సేవ కేంద్రాలలో నారాయణ రకం వేరుశనగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఖరీఫ్లో పంట సాగు చేపట్టినప్పుడు పంట నమోదు తప్పనిసరిగాచేసుకోవాలని తెలియజేశారు పంట నమోదు చేసుకున్న రైతులకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలతమండలవ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్ రైతులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** నేటితరం విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఉపదేశించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సెల్ ఫోన్ ద్వారా మంచిని తీసుకుని చెడును దూరం చేయాలని విద్యపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బాలికలు గృహహింస, ఫోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. యువత సైబర్ నేరాలతో పాటు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఈ విషయాలపై విద్యార్థులు తల్లిదండ్రులతోపాటు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు వైద్య సేవలు

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలో మట్లీ పంచాయతీలో నాయనవారిపల్లె, బిఎంఆర్ పల్లె , పంచాయతీలో బత్తెనవారిపల్లె లో ఉండే రైతుల పశువులకు పశు సంవర్తక శాఖఉప సంచాలకుల డాక్టర్ మాలకొండ ఆధ్వర్యంలోబుధవారం వైద్య సేవలను అందించారు. కార్యక్రమంలో భాగంగా 1240 గొర్రెలకు మరియు మేకలకు నటల నివారణ మందు తాగించడం జరిగింది. అదేవిధంగా మూడు నెలల పైబడిన పాయదోడలకు మరియు 157 ఆవులకు తై లేరియా వ్యాక్సిన్ వేయడం జరిగింది. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ సకాలంలో పశువులకు వైద్య సేవలు చేయించుకోవాలని జాగ్రత్తలు పాటించాలని అలాంటప్పుడే పశువుల నుండి అధికంగా పాలు ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ గణేష్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ జయప్రకాష్, సిబ్బందిపాల్గొన్నారు.



## సింగరి వెంకటమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీ ధర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలం, అనంతరాజు పేట గ్రామ వాస్తవ్యులు సింగిరి రాజా మాతృమూర్తి సింగరి వెంకటమ్మ అకస్మత్తుగా మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించినప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి త్లాతంశెట్టినాగేంద్ర,ఆలంరమేష్కూటమినాయుకులుపాల్గొని నివాళులర్పించారు.

## అప్పులబాధతో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అప్పుల బాధ తాళలేక రియల్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో జరి గింది. మృతుడి కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లె పట్టణం ,అమ్మినేనివీధికి చెందిన బొజ్జ రాజేంద్రప్రసాద్ (50) రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిం చేవాడు. స్థానిక కృష్ణానగర్ లో ఉన్న కార్యాలయం నందు వ్యాపార లావాదేవీలు జరిపేవాడు. వ్యాపార నిమిత్తం పలువురి వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. వ్యాపారాలు ముందుకు సాగకపోవడంతో నష్టాల్లో కూరుకుపోయాడు. దీంతో అధిక వడ్డీలు కట్టలేక తీవ్రమనస్థాపానికి గురయ్యాడు. అప్పులు తీర్చే మార్గం లేదని గ్రహించి మధ్యాహ్నం భోజ నానికి వెళ్లే సమయంలో ఒంటరిగా ఉండడంతో ఆలోచనలతో ఉక్కిరి,బిక్కిరై తీవ్రమనస్తాపానికి గురయ్యాడు. కార్యాలయం తలుపులు మూసుకుని అధిక వడ్డీలు ఎక్కువయ్యాయని,వాటిని కట్టలేని పరిస్థితుల్లో ఉన్నానని,చావు తప్ప వేరే మార్గం లేదని,భార్య,బిడ్డ క్షమించమని కోరతూ సెల్ఫీ వీడియో తీసుకుని కార్యాలయంలోని



ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సమయంలో కార్యాలయానికి వెళ్ళిన స్థానికులు లోపల లాక్ వేసి ఉండడంతో కాసేపు తలుపు తట్టారు. స్పందన లేకపోవడంతో కిటికీలోంచి చూడగా రాజేంద్రప్రసాద్ ఉరికి వేలాడుతూ కనపడ్డాడు. దీంతో గట్టిగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చారు. రాజేంద్రప్రసాద్ భార్య లత స్నేహితురాలు,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి అక్కడికి చేరుకొని చూడగా అప్పటికే అతను మృతి చెంది ఉన్నాడు. దీంతో ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతునికి భార్య లతతో పాటు ఇంటర్ చదువుతున్న కుమార్తె రిషిత ప్రసాద్ ఉన్నారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ములకలచెరువు వాసి మహారాష్ట్రలో మృతి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు వినాయక నగర్ లో నివాసం ఉంటున్న రమణ (45) మహారాష్ట్రలో జరిగినరోడ్డుప్రమాదంలోమృతి చెందాడు. రమణ ములకల చెరువులో ఖోఖోపీట్ ఎరువుల ఫ్యాక్టరీతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర బార్డర్లలో నర్సరీలు ఉన్నాయి. నర్సరీల నిర్వహణలో భాగంగా మంగళవారం మహరాష్ట్ర రాష్ట్ర, తెలంగాణ బార్డర్లోని గుడిహత్నూర్ మార్గమధ్యంలో రమణ ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని మహరాష్ట్ర బస్సు ఢీ కొంది. ఈ ప్రమాదంలో రమణ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహానికి బుధవారం ములకలచెరువులో అంత్యక్రియలు నిర్వహించారు. తంబళ్లపల్లె తెదేపా ఇన్చార్జి జయచంద్రారెడ్డి రమణ భౌతిక గాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మృతుడికి ఇద్దరు భార్యలు, నలుగురు పిల్లలు ఉన్నారు.

## డెంగ్యూ జ్వరంపై అప్రమత్తంగా ఉండండి

### విద్యార్థులకు అవగాహన – అడిషనల్ డిఎంహెచ్వో రవిబాబు

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** జులై 1 నుండి 30 వరకు డెంగ్యూ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి చాముండేశ్వరి పేట గ్రామం లో సెంట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం విద్యార్థులకు డెంగ్యూ వ్యాధిపై కడప అడిషనల్ డీఎంహెచ్ఓ రవిబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం నివారణ కొరకై విద్యార్థులు శుభ్రత పాటించాలని వర్షాకాలంలో ఎక్కువగా డెంగ్యూ జ్వరాలు విస్తరిస్తాయని పాఠశాల ఆవరణంలో నీరు నిలువ లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు తెలిపారు గ్రామీణ



ప్రాంతాల్లో అపరిశుభ్రత ప్రాంతాలు పూర్తిగా తొలగించి ప్రజలను ఆరోగ్య వంతులుగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ సూపర్వైజర్ రమణయ్య వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచండి

### కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్

**సిద్ధవటం మేజర్న్యూస్ :** కడప, చెన్నై జాతీయ రహదారి కడప ఫారెస్ట్ రేంజ్ పరిధి లోనిరాజీవ్స్మృతివనంలో, 4 లక్షలు మొక్కలు పెంపకం చేపడుతున్నామని కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ తెలిపారు మండలం లోని కడప చెన్నై జాతీయ రహదారి జేఎంజే కళాశాల సమీపాన ఉన్న రాజీవ్ స్మృతి వనంలో వేప, నేరేడు, ఉసిరి, ఎర్రచందనం, కానుగ,నెమలి నారా, గన్నేరు, గుల్ మహల్, తదితర మొక్కలను నర్సరీ ద్వారా 4, లక్షలు పైగా పెంపకం చేపట్టారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ బుధవారం మాట్లాడుతూ ఈనెల 5 తేదీ న మొక్కలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి మొక్క నాటే విధంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేస్తున్నామని ప్రతి విద్యార్థి మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించేలా బాధ్యతలు తీసుకోవా లని ప్రతికుటుంబంకనీసంఒకమొక్కను స్వీకరి ంచినాటితేకాలుష్య,రహిత ఆరోగ్యవం తమైన గ్రామాన్నితీర్చిదిద్దొచ్చనితెలిపారుకార్య క్రమ ంలోకడపరేంజ్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు